ChimataMusic.com
Patha Patala Parnasala

# అలా మండిపడకే జాబిలీ.. చలీ ఎండ కాసే రాతిరీ

చిత్రం: జాకీ (1985)

పాడినవారు: జానకి

సంగీతం: బాలు

గీత రచయిత:

పల్లవి:

అలా మండిపడకే జాబిలీ.. చలీ ఎండ కాసే రాతిరీ

దాహమైన వెన్నెల రేయి.. దాయలేను ఇంతటి హాయి

ఎలా తెలుపుకోనూ ప్రేమనీ.. ఎలా పిలుచుకోనూ రమ్మనీ

అలా మండిపడకే జాబిలీ.. చలీ ఎండ కాసే రాతిరీ

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నిన్ను చూడకున్నా.. నీవు చూడకున్నా.. నిదురపోదు కన్నూ.. నిశిరాతిరీ

నీవు తోడు లేకా.. నిలువలేని నాకూ.. కొడిగట్టునేలా కొనఊపిరీ

ఇదేనేమో బహుశా తొలినాటి ప్రేమా

ఎలా పాడుకోనూ నిట్టూర్పు జోలా

ఈ పూల బాణాలు.. ఈ గాలి గంధాలు సోకేను నా గుండెలో..

తుదిలేని సయ్యాటలో

అలా మండిపడకే జాబిలీ.. చలీ ఎండ కాసే రాతిరీ

దాహమైన వెన్నెల రేయి.. దాయలేను ఇంతటి హాయి

ఎలా తెలుపుకోనూ ప్రేమనీ.. ఎలా పిలుచుకోనూ రమ్మనీ

చరణం 2:

పూటకొక్క తాపం.. పూలమీద కోపం.. పులకరింతలాయే సందెగాలికి

చేదు తీపి ప్రాణం.. చెలిమిలోని అందం.. తెలుసుకుంది నేడే జన్మజన్మకీ

సముఖాన ఉన్నా రాయబారమాయే

చాటుమాటు నేవో రాసలీలలాయే

ఈ ప్రేమ గండాలు.. ఈ తేనె గుండాలు గడిచేది ఎన్నాళ్ళకో..

కలిసేది ఏనాటికో

అలా మండిపడకే జాబిలీ.. చలీ ఎండ కాసే రాతిరీ

దాహమైన వెన్నెల రేయి.. దాయలేను ఇంతటి హాయి

ఎలా తెలుపుకోనూ ప్రేమనీ.. ఎలా పిలుచుకోనూ రమ్మనీ

ChimataMusic.com

Patha Patala Parnasala